


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 282 | కర్నూలు | శనివారం నవంబర్ 08 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# వందేమాతర 150వ వార్షికోత్సవం...

## ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల



(శ్రీచక్ర) వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక నాణెం, స్మారక తపాలాబిళ్ల ను విడుదల చేశారు. దీంతోపాటు జాతీయ గేయానికి సంబంధించి '150.ఇన్(150.తిని)' అనే ఓ స్పెషల్ పోర్టల్‌నూ ఆయన ఆవిష్కరించారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన వందేమాతరం సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ.. 'వందేమాతరం' అనే పదం మన వర్తమానంలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని రేకెత్తిస్తుందని, తద్వారా మనం సాధించలేని లక్ష్యమంటూ ఏదీలేదనే ధైర్యాన్నిస్తుందని చెప్పారు. ఫలితంగా కోట్లాది మంది భారతీయుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని ఉద్ఘాటించారు. మోదీకి మద్దతుగా సమాజంలోని అన్నివర్గాల పౌరులు బహిరంగ ప్రదేశాల్లో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా అనగా 2026 నవంబర్ 7 వరకూ నిర్వహించాలని మోదీ పిలుపునిచ్చారు. దీనికోసం ఈ ఏడాది అక్టోబర్ 1న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. దేశపౌరుల్లో ముఖ్యంగా యువతలో విప్లవాత్మక స్ఫూర్తిని రగిలించే ఈ గేయంను ఏడాది పాటు ఓ ప్రత్యేక కార్యక్రమంలా నిర్వహించడం వల్ల భావితరాల హృదయాల్లో చిరకాలం నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ సక్సేనా, సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి శుభ సందర్భంగా.. బంకిం చంద్ర ఛటర్జీ రచించిన 'ఆనంద్‌మఠ్ నవలలోని 'వందేమాతరం' గేయం తొలుత 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ప్రచురితమైంది. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఈ గేయం ఎంతగానో స్ఫూర్తినిచ్చింది.

# ఆనందక్షణాలను సీఎంతో పంచుకున్న శ్రీచరణి

అమరావతి, నవంబర్ 7(శ్రీచక్ర) : ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ ఈరోజు (శుక్రవారం) ఉదయం సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారు కలిశారు. క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఇరువురికి మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ గెలుచుకున్నందుకు శ్రీచరణిని సీఎం, మంత్రి అభినందించారు. ఆపై శ్రీచరణి, మిథాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనంద క్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీచరణి పంచుకున్నారు. ఉమెన్ వరల్డ్ కప్



గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళలు సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి కొనియాడారు.కాగా.. ఈరోజు ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఉమెన్ క్రికెట్ వరల్డ్ కప్ టీమ్ విన్నర్ శ్రీచరణికి ఘన స్వాగతం లభించింది. శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీలు, మంత్రులు, శాప్ ఛైర్మన్ కలిసి శ్రీచరణి, మిథాలి రాజ్‌ను వెంటపెట్టుకుని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అయితే గన్నవరం నుంచి బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఏసీఏ మొదట భావించింది.

# వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు...

ఢిల్లీ:(శ్రీచక్ర) వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రహదారులపైకి కుక్కలు, పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని పేర్కొంది. డ్రైవ్ అమలుపై 8 వారాల్లో స్టేటస్ రిపోర్టు అందజేయాలని ఆదేశించింది. స్కూల్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రుల్లోకి.. కుక్కలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వీధి కుక్కల నిర్వహణపై అమికస్ క్యూరీ నివేదికను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. నివేదిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ దాఖలు చేయకుంటే చర్యలు తప్పవని సుప్రీంకోర్టు హెచ్చరించింది.గత విచారణలో ప్రభుత్వ భవనాల పరిసరాల్లో కుక్కలకు ఆహారం పెట్టే వ్యవహారాన్ని నియంత్రించేందుకు మార్గదర్శకాలు జారీ చేస్తామని కోర్టు సూచించిన విషయం తెలిసిందే. వీధి కుక్కల కేసులో విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ విచారణలో పశువుల సంక్షేమ బోర్డు(ఎడబ్ల్యూబీఐ)ను ఇంప్లీడ్ చేయడంతో పాటు, కుక్కల దాడులకు గురైన బాధితుల దరఖాస్తులకు అనుమతి ఇచ్చింది.అమికస్ క్యూరీ నివేదికలో పేర్కొన్న విషయాలు కోర్టు ఆదేశాల్లో భాగంగా పరిగణించబడతాయని సుప్రీం పేర్కొంది. అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు నివేదికలో గుర్తించిన లోపాలను సరిచేయడానికి తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది.

# జగన్‌కు ఇచ్చి పడేసిన మంత్రి పార్థసారథి..




అమరావతి, నవంబర్ 7(శ్రీచక్ర) : వైఎస్ జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వ హయాంలో క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ ఎద్దేవా చేశారు. ఆయన పాలనంతా దోపిడీ, విధ్వంసమే ధ్యేయంగా సాగిందన్నారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి పార్థసారథి.. జగన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.మొంథా తుపాను వేగం కంటే చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించి.. క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిందన్నారు మంత్రి. కానీ, ఇవేవీ కనిపించని జగన్.. అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ చేసిందంతా క్రెడిట్ చోరీనే అని విమర్శించారు. ప్రభుత్వంలోకి రావడమే ఆలస్యం.. విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డాడని.. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు మంత్రి పార్థసారథి. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి జగన్ చేసిన మోసాలు, విధ్వంసమే కారణమన్నారు.జగన్ ప్రభుత్వం హయాంలో అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి.. ఇంటికి ఒకరికే ఇచ్చి మోసం చేశారన్నారు. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. 67 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్ వరకు రూ. 10,090 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారాయన. జగన్ ప్రభుత్వంలో చిక్కి, కోడిగుడ్ల పంపిణీలో రూ. 200 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై వారు సిగ్గుపడాలన్నారు. రైతు భరోసా రూ. 14 వేలు ఇస్తామని చెప్పిన జగన్.. కేవలం రూ. 7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు రెండు విడతలుగా రైతులకు ఇస్తున్నామని చెప్పారు మంత్రి పార్థసారథి. ఇక పెట్టుబడులు రాబట్టే విషయంలోనూ కూటమి సర్కార్ అద్భుతంగా పని చేస్తోందన్నారు

# ఆలూరులో వైసీపీకి షాక్.. బీజేపీలో భారీగా చేరికలు

విజయవాడ, నవంబర్ 7(శ్రీచక్ర) : ఏపీలో వైసీపీ అధికారం కోల్పోయక ఆ పార్టీకి ఎన్నో ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. 11 సీట్లు మాత్రమే ఇచ్చి వైసీపీకి ప్రజలు పెద్ద షాకే ఇచ్చారు. ఇక వైసీపీ నేతలు కూడా జగన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి తర్వాత నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే జగన్‌కు అత్యంత సన్నిహితులు, ముఖ్య నేతలతో పాటు ఎంపీలు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, కిందస్థాయి నేతలు అనేక మంది వైసీపీకి గుడ్‌బై చెప్పేసి వివిధ పార్టీలలో చేరిపోయారు. వైసీపీని వీడే వారి సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. తాజాగా ఆలూరులో పలువురు నేతలు వైసీపీకి పెద్ద షాక్ ఇచ్చారు. ఆలూరు నియోజకవర్గంలో జడ్పీటీసీ, పలువురు సర్పంచ్‌లు.. వైసీపీకి రాజీనామా చేసి బీజేపీ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈరోజు (శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్.. వారందరికీ కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆలూరు నియోజకవర్గం నుంచి కమలమ్మ నేతృత్వంలో జడ్పీటీసీ సభ్యులు శేఖర్, పలువురు సర్పంచ్‌లు, వైసీపీ సీనియర్ నేతలు బీజేపీలో చేరారు. విజయవాడకు చెందిన బీసీ సంఘాల నాయకులు లాకా వెంగళరావు యాదవ్, నాగుల్ మీరా, యలమందలరావు బీజేపీ కండువా కప్పుకున్నారు.

# శ్రీచరణికి ప్రభుత్వ నజరానాపై క్రీడాశాఖ మంత్రి స్పందన

అమరావతి, నవంబర్ 7:(శ్రీచక్ర) వరల్డ్ కప్ గెలిచిన మహిళా క్రికెట్ జట్టు సభ్యురాలు శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా వరాలు ఇవ్వండపై రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్రీడా ప్రతిభకు గుర్తింపుగా శ్రీచరణికి రూ.2.5 కోట్ల నగదు పురస్కారం, కడప జిల్లా స్వగ్రామంలో ఇంటి స్థలం కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. శ్రీచరణికి గ్రూప్-1 ఉద్యోగం ప్రకటిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ఆదర్శనీయమని అన్నారు. క్రీడాకారుల ప్రతిభను గౌరవించే సీఎంకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.క్రీడా రంగం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవి అని అన్నారు. యువ క్రీడాకారులకు ప్రోత్సాహకంగా తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని తెలిపారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో కొత్త చరిత్ర మొదలైందన్నారు. క్రీడాకారుల కలలను సాకారం చేస్తున్న సీఎం, మంత్రి లోకేష్ దూరదృష్టి ప్రశంసనీయమైందని కొనియాడారు. శ్రీచరణి విజయంతో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ వేదికపై మార్మోగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఈరోజు ఉదయం ఇండియన్ ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలి రాజ్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. సీఎం క్యాంపు ఆఫీసుకు వచ్చిన ఇరువురిని మంత్రి లోకేష్ స్వాగతించారు. ఆపై ముఖ్యమంత్రిని కలిసిన శ్రీచరణి.. వరల్డ్ కప్ విజయంపై మాట్లాడారు. అంతకు ముందు గన్నవరం ఎయిర్‌పోర్టులో శ్రీచరణికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఘన స్వాగతం పలికారు.

# భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు, రూ. 10 వేల జరిమాన

## తీర్పు వెలువరించిన కర్నూలు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కమలా దేవి :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, నవంబర్ 7 (శ్రీచక్ర): ముద్దాయి శ్రీనివాసులు అతని భార్య లక్ష్మీదేవి 2007లో ఇద్దరు కూడా ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గరలోని శివప్ప నగర్ లో నివాసం ఉంటున్నారు. భర్త శ్రీనివాసులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీ స్టాల్ పెట్టుకొని జీవించేవాడు. ఇతనిపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ లో రౌడీ షీట్ ఉన్నది. అయితే పెళ్లి అయినటువంటి 11 సంవత్సరాల తర్వాత తన భార్య యొక్క ప్రవర్తన మీద అనుమానం ఉండి తరచూ గొడవలు పడుతూ 2018 నవంబర్ 18 తేదిన తన భార్యని భర్త శ్రీనివాసులు గొంతు నులిమి చంపడం జరిగింది. ఈ విషయంపై కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ లో క్రైమ్ నెంబర్ 415/ 2018 కింద మర్డర్ కేసుగా నమోదు చేశారు. అప్పట్లో దర్యాప్తు అధికారిగా సిఐ డి. మహేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఛార్జ్ షీట్ వేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును విచారించిన పిదప నేరం ఋజువు కావడంతో ముద్దాయి అయిన శ్రీనివాసులుపై జీవిత ఖైదు మరియు రూ. 10 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం కర్నూలు మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కమలా దేవి తీర్పును ఇవ్వడం జరిగింది.కేసు వాధించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి. సరళాదేవిని, కేసు నమోదు చేసి, పక్కాగా దరాప్తు చేసిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహాలను, సాక్షులను కోర్టు యందు హాజరు పరిచిన ఎఎస్సై సుబ్బరాజు, కోర్టు కానిస్టేబుల్ ఎమ్. వెంకటరమణలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.



# సంపాదకీయం

## స్వాతంత్ర్యోద్యమంలో ప్రేరణ మంత్రం వందేమాతరం !

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు–బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది

## బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి






కర్నూలు,నవంబర్ 7 (శ్రీచక్ర): ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, క్లినిక్‌లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. బయో మెడికల్ వేస్ట్ సొల్యూషన్ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రతినిధితో వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నాలుగు వాహనాల ద్వారా అన్ని ఆసుపత్రుల నుండి వేస్ట్ కలెక్ట్ చేసుకుని నిర్వీర్యం చేస్తామని ప్రతినిధి కలెక్టర్ కు తెలియజేశారు. ఆదోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ను ఫోన్ ద్వారా ఏ విధంగా బయోమెడికల్ వేస్ట్ ను నిర్వీర్యం చేస్తున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లౌవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు.ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను బయోమెడికల్ వేస్ట్ మానేజ్మెంట్ యాప్ లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ "చెత్తను వేరు చేసే ముందు ఆలోచించండి" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్, చంద్రమోహన్ రెడ్డి పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,డాక్టర్ జఫ్రుల్లా డిసిహెచ్ఎస్,డాక్టర్ వెంకటేశ్వర్లు జి జి హెచ్ సూపరింటెండెంట్ , డాక్టర్ వేణుగోపాల్ ఐఎంఏ ప్రతినిధి, కర్నూలు ఆదోని,ఎమ్మిగనూరు,గూడూరు మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


## జిల్లా అభివృద్ధికి కార్పొరేట్ సంస్థలు సహకరించాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు, నవంబర్ 7 (శ్రీచక్ర): జిల్లాలో కార్పొరేట్ సంస్థలు జిల్లా అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ వివిధ కార్పొరేట్ సంస్థలను కోరారు. శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ లెవెల్ సి ఎస్ ఆర్ రివ్యూ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి ఉందని , ప్రధానంగా జిల్లా పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి జిల్లాలో ఉన్న కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ నిబంధనల మేరకు తమ సంస్థల లాభాల నుండి రెండు శాతం నిధులను కేటాయించాలని కోరారు. ఈ నిధులను ఒక పద్ధతి ప్రకారం జిల్లా యంత్రాంగం సూచనల మేరకు వెచ్చించాలని వారిని కోరారు. ఇందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను సమర్పించాలని జిల్లా పరిశ్రమల జిఎం ను ఆదేశించారు. ఈ సమావేశానికి సిపిఓ భారతి, గ్రీన్ కో సంస్థ నుండి బాషా మరియు శరత్చంద్రరావు , టీజీవి ఇండస్ట్రీస్ నుండి రాఘవేంద్ర రెడ్డి ,రాజేష్ కుమార్ మరియు హరి కిషోర్, జయరాజ్ ఇస్పాత్ నుండి అరవింద్ , మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ శ్రీనివాస్, ఆదాని విల్మార్ నుండి రామమూర్తి, అర్సలర్ మిట్టల్ ఏ ఎమ్ గ్రీన్ ఎనర్జీ నుండి లక్ష్మీకాంత్ మరియు జిల్లా అధికారులు... జి.ఎం. డిస్టిక్ ఇండస్ట్రీస్ అశోక్ కుమార్,డి డి జవహార్ బాబు, ఏడి డేనియల్,సి.వి.ఓ. భారతి ,జెడ్ఎం.మధుసూదన్,నాబార్డ్ మేనేజర్ సుబ్బారెడ్డి, డి ఎం హెచ్ ఓ భాస్కర్, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి హనుమన్న , లేబర్ ఆఫీసర్ సీతా లక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి ,కర్నూలు కార్పొరేషన్ సతీష్ కుమార్ రెడ్డి , ఆదోని మున్సిపల్ కమిషనర్ సందీప్ కుమార్, గూడూరు నగర పంచాయతీ నుండి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు చంద్రబాబు ప్రైవేట్ పరం చేయడం దారుణం:మాజీ ఎమ్మెల్యే కాటసాని





నంద్యాల, నవంబర్ 7 (శ్రీచక్ర): పాణ్యం మండలం తమ్మరాజు పల్లె గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ – కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వరం చేయాలని కూటమి నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటి దగ్గరకు వెళ్లి ప్రజలందరికీ చేత సంతకాల సేకరణలో పాల్గొని, వైయస్సార్సీపి సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేదవాడు ఇంగ్లీష్ మీడియం చదవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ స్కూలను నాడు నేడు కింద ప్రభుత్వ స్కూలను డెవలప్మెంట్ చేసిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డిది.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే, చంద్రబాబు వాటిని ప్రవేటీకరణ చేయడం దారుణంమని తెలిపారు. ఎలక్షన్ల ముందర తెలుగుదేశం నాయకులు హామీలు ఇవ్వడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రజలందరూ కూడా మోస మాటలు నమ్మి ఓట్లేసి మోసపోవడం జరిగింది..అక్క చెల్లెలకు అందరికీ కూడా నెలకు 1500 ఇస్తామని చెప్పడం జరిగింది. సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని మోసం చేయడం జరిగింది..మా వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ , వైఎస్ఆర్ చేయూత ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది.పేద ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను దూరం చేయాలన్న దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఈ కుట్రలకు తెరతీసింది, దీనిని ఎంత మాత్రం సహించే ప్రసక్తే లేదు, అందులో భాగంగానే మననాయకుడు వైయస్ జగన్ పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని పాణ్యం నియోజకవర్గంలో సైతం ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంతకాలు చేయడం ద్వారా జయప్రదం చేయాలని ప్రజలకి పిలుపునిస్తు.. ప్రజలందరు ఒకటి గుర్తుపెట్టుకోండి కష్టకాలంలో మన పార్టీ నమ్ముకొని పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు నాయకులకు మనం అధికారంలోకి వచ్చాక మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాణ్యంమాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి గారు,పాణ్యం మండల నాయకులు,తమ్మరాజు పల్లె నాయకులు శేషరెడ్డి గారు గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు సహకారం అభినందనీయం

**బుధవారపేట మలుపు దుకాణదారులకు చెక్కు అందజేత నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, నవంబర్ 7 (శ్రీచక్ర): నగరంలోని బుధవారపేట, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణకు షాపులను స్వచ్ఛందంగా తొలగించడం ద్వారా షాషా మసీదు కమిటీ సభ్యుల సహకారం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులకు భవన నష్ట పరిహార చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని బుధవారపేట వద్ద ట్రాఫిక్ అంతరాయం కారణంగా దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తేదీ:17-10-2025వ ఆదేశాల ప్రకారం, 4.75 సెంట్ల స్థలంలో ఉన్న 7 షాపులకు రూ.27,11,994/- విలువైన చెక్కులు అందజేశామని, యాజమాన్య హక్కులను సమర్పించిన తర్వాత టిడిఆర్ బాండ్లను కూడా త్వరితగతిన జారీ చేస్తామని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని "చారిత్రాత్మక మలుపు"గా అభివర్ణించిన కమిషనర్, నగరాభివృద్ధిలో భాగంగా సామరస్యంగా సమస్య పరిష్కారానికి సహకరించిన మసీదు కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ బి. వెంకటరమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ దివాకర్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ జుబేర్, అలాగే ముత్తవల్లి అజాం, అబ్బాస్, హమీద్, రజాక్, మహబూబ్ పీర్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవులను అనారోగ్య భారీ నుండి రక్షించాలి

**నేదురుమల్లి హరీష్ చంద్రా రెడ్డిని కోరిన పాడి రైతులు**

కోట నవంబర్ 7 (శ్రీ చక్ర): ఆవులను అనారోగ్య భారీ నుండి రక్షించాలని నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయతీకి చెందిన వైసిపి యువ నాయకులు చంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలం కొత్తపాళెం గ్రామంలో ఆవులకు వింత చర్మవ్యాధులు సోకుతున్నాయని,ఆవుల శరీరమంతా నల్లని మచ్చలతో అనారోగ్యానికి గురై వాటి ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ఇటీవలే రెండు ఆవులు ఒక లేగదూడ చనిపోయాయని నేదురుమల్లి హరి ష్ చంద్రా రెడ్డి తెలిపారు.దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.దీనిపై పశు వైద్య అధికారులు వెంటనే స్పందించి ఆవులకు మందులు,ఇంజక్షన్ లు వంటి చర్యలు చేపట్టి ఆవులను అనారోగ్య భారీ నుండి కాపాడాలని పాడి ఆవుల రైతులు వైసీపీ యువ నాయకులు నేదురుమల్లి హరీష్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ సమస్యపై వెంటనే స్పందించిన హరీష్ చంద్రా రెడ్డి సదరు రైతుల సమక్షంలో ఆవులకు సోకుతున్న వ్యాధి లక్షణాలు, సమస్య తీవ్రతను పశు సంవర్ధకశాఖ అధికారులకు క్షుణ్ణంగా వివరించి. నివారణ,వాటి చికిత్స కొరకు ఏడీ సుబ్రహ్మణ్యం,విద్యానగర్ పశు వైద్యాధికారి సిరాజ్ ఖాన్, కాంపౌండర్ శిఖామణిలతో ఫోన్ లో మాట్లాడి గ్రామంలో పర్యటించి ఆవులకు సోకిన వ్యాధిని గుర్తించి టీకాలు,మందులను ఇవ్వాలని, ఉచిత పశు వైద్యశిబిరం సైతం ఏర్పాటు చేసి వైద్యం చేయాలని కోరారు.ఆవుల చికిత్స,టీకాల కొరకు అవసరమైతే తమ వంతు రుణసాయం అందిస్తామని తెలిపారు. నేదురుమల్లి హరీష్ రెడ్డి విజ్ఞప్తికి మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారు.హుటాహుటిన పశు వైద్య శాఖా అధికారులు గ్రామంలో పర్యటించి ఆవులకు సోకిన వ్యాదులను గుర్తించారు. వ్యాధులకు అత్యంత త్వరలోనే ఉచితపశు వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు.అవసరమగు మందు లు టీకాలు ఏర్పాటు చేసి చికిత్స అందిస్తామని అధికారులు తెలిపారు.అలాగే గ్రామంలో విచ్చలవిడిగా రోడ్ల మీద అడ్డంగా వాహన దారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆవుల సమస్య పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హరీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.



## బస్సు ప్రమాద సంఘటనలో వి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్ కుమార్ అరెస్టు

### రిమాండుకు తరలించిన కర్నూలు పోలీసులు

కర్నూలు , నవంబర్ 7 (శ్రీచక్ర): అక్టోబర్ 24 వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కర్నూలు జిల్లా, ఉలిందకొండ పియస్ పరిదిలోని కల్లూరు మండలం, చెట్లమల్లాపురం గ్రామపరిదిలో 44 వ జాతీయ రహదారి పై వి కావేరీ ట్రావెల్ బస్సు ప్రమాదంలో 19 మంది చనిపోయారు. ఈ సంఘటన పై వి కావేరి ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మరియు ఓనర్ ల పై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ అధికారి అయిన పత్తికొండ డిఎస్పీ వెంకట రామయ్య ఈ కేసును క్షుణ్ణంగా విచారించారు. ఈ సంఘటనలో మొదటి నిందితుడైన మిరియాల లక్ష్మయ్య ను 2025 అక్టోబర్ 28 తేదిన కర్నూలు పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పెట్టడం జరిగింది. అదే విధంగా ఈ కేసు లో రెండవ ముద్దాయి వి కావేరీ ట్రావెల్స్ బస్సు ఓనర్ అయిన వేమూరి వినోద్ కుమార్ ను ఈ రోజు (2025 నవంబర్ 07) ఉదయం 07.30 గంటలకు కర్నూలు పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం ముద్దాయిని గౌరవనీయ జెఎఫ్సీఎం , స్పెషల్ మొబైల్ కోర్టు వారి ఎదుట హాజరు పెట్టడం జరిగింది.

## మృతి చెందిన వేద పాఠశాల విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం





మంత్రాలయం నవంబర్ 7, (శ్రీచక్ర) : గత సంవత్సరం జనవరి 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేద పాఠశాల విద్యార్థుల కుటుంబాలకు శ్రీ మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. కర్ణాటక రాష్ట్రం అనెగొందిలో వెలసిన నరహరి తీర్థ ఆరాధన ఉత్సవలు శ్రీ మఠంకు అనుకూలంగా తీర్పు రావడంతో శ్రీ మఠం పీఠాధిపతులు ఉత్తర్వుల మేరకు సంస్కృతి విద్యాపీఠం విద్యార్థులు ఒక తుఫాన్ వాహనంలో ఆనగొందికి బయలుదేరారు. సింధనూరుకు పది కిలోమీటర్ల దూరంలో వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరిగింది. అందులో ఉన్న వేద పాఠశాల విద్యార్థులు సుజయీంద్ర అభిలాష్ , హయవదన కట్టి , జయసింహ డ్రైవర్ శివ అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేద పాఠశాల విద్యార్థుల ఒక్కొక్క కుటుంబానికి రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు రూ. 5 లక్షల (ఎఫ్ డి) రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ఈసందర్భంగా స్వామి జీ మాట్లాడుతూ విద్యార్థుల శ్రీమఠంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాదిరాజా చార్ , ఆధ్యాత్మిక మఠం అభివృద్ధి అధికారి శ్రీ పతిచార్ , ద్వారపాలక ఆనంతస్వామి , తదితరులు ఉన్నారు.

## ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో.., వందేమాతరం, జాతీయ గేయాన్ని ఆలపించిన అధికార బృందం...,

కోట నవంబర్ 7 (శ్రీ చక్ర): వందేమాతరం జాతీయ గేయానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా కోట మండల కార్యాలయం నందు మండల సిబ్బంది,వెలుగు సిబ్బంది జాతీయ గేయాన్ని ఆలపించడం జరిగింది.అదేవిధంగా శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ యందు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 709 రకాల సేవలను ఏ కార్యాలయమునకు వెళ్లకుండా ఇంటి వద్ద నుండే వారికి కావలసిన సేవలను వాట్సాప్ నందు అప్లై చేసి సర్టిఫికెట్లు వాట్సాప్ నందే పొందవచ్చునని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమం ప్రతి సచివాలయం నందు సచివాల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఎంపీడీవో పాల్గొనడం జరిగినది.





## వందేమాతరం జాతీయ గేయం కు 150 ఏళ్లు

### జిల్లా పోలీసు కార్యాలయంలో వందేమాతరం జాతీయ గేయం ఆలాపన. వందేమాతరం జాతీయ గేయాన్ని ఆలపించిన... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, నవంబర్ 7,(శ్రీచక్ర):,భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం జాతీయ గేయం శుక్రవారం 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోందని బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7 న జాతీయ గేయం ను రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో సాముహికంగా వందేమాతరం జాతీయ గేయం ను ఆలపించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు పోలీసు అధికారులు , సిబ్బంది అందరూ కలిసి వందేమాతర జాతీయ గేయం ఆలాపన చేశారు. వందేమాతర జాతీయ గేయం స్వాతంత్ర్య ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి, సామాన్యులను సమరయోధులుగా మార్చిందని , ప్రతి ఒక్కరూ జాతీయత భావాన్ని పెంపోందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని జిల్లా ఎస్పీ పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ , కర్నూల్ డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పి ప్రసాద్, డిపిఓ ఎఓ విజయలక్ష్మి, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు , ఆర్ ఎస్సైలు, పోలీసు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మఠానికి రూ. 3.25 లక్షల విరాళం



మంత్రాలయం , నవంబర్ 7, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చెందిన సుష్మ అనే భక్తురాలు ఒకరోజు సంపూర్ణ సేవ కు రూ. 1.25లక్షల , హైదరాబాద్ కు చెందిన రాఘవేంద్ర సందీప్ ధనవాడ్ అనే భక్తుడు ఒకరోజు సంపూర్ణ సేవ రూ. 1.25 లక్షల , బృందావన వస్త్ర సమర్పణ సేవకు రూ. 75 వేలు విరాళంగా ఇచ్చినట్లు మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. వారి విరాళాలను 9వ తేదిన జరుగు సంపూర్ణ సేవకు ఉపయోగిస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. వారి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం , ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

కర్నూలు నవంబర్ 7 (శ్రీచక్ర): వందేమాతరం150 ఏళ్ల సంస్మరణోత్సవంను పురస్కరించుకొని కర్నూలు లో కొండారెడ్డి బురుజు వద్ద వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమము నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం అని, అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి అని తెలిపారు. వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి, సామాన్యులను సమరయోధులుగా మార్చిందని,ఈ పాట భారత మాత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని, భారత ప్రజల ఐక్యతను, వైవిధ్యాన్ని జరుపుకుంటుందని తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం గేయం ఈ రోజు 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోందని బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గేయాన్ని రచించారని తెలిపారు. ప్రతి ఒక్కరు జాతీయత భావాన్ని పెంపోందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ , జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, ఆర్ ఐ ఓ లాలప్ప , మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది , ఎన్ సి సి విద్యార్థులు, స్కౌట్స్, గైడ్ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలు పాల్గొనడం జరిగినది.











## ఉమ్మడి జిల్లాలో హంద్రీ నీవా నీటితో త్వరితగతిన చెరువులను పూర్తి స్థాయిలో నింపాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి:జిల్లా కలెక్టర్ డా.సిరి







కర్నూలు, నవంబర్ 07 (శ్రీచక్ర): ఉమ్మడి జిల్లాలో హంద్రీ నీవా నీటితో త్వరితగతిన చెరువులను పూర్తి స్థాయిలో నింపాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గారి అధ్యక్షతన వ్యవసాయం – అనుబంధ శాఖలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మత్స్యశాఖ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ తదితర అంశాలపై నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో హంద్రీ నీవా నీటితో ఎన్ని చెరువులను నింపారని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. 73 చెరువులకు గాను 45 చెరువులను పూర్తిస్థాయిలో నింపామని,మిగిలినవి పాక్షికంగా నింపామని అధికారులు వివరించారు. అన్ని చెరువులను త్వరితగతిన పూర్తి స్థాయిలో నింపాలని సూచించారు. రబీలో శెనగ విత్తనాలు రైతులకు ఎంతమేరకు పంపిణీ చేశారని వ్యవసాయ అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ ఆరా తీశారు.. ఇప్పటివరకు కర్నూలు జిల్లాలో 12 వేల క్వింటాళ్లు,నంద్యాల జిల్లాలో 12 వేల క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు వివరించారు...శెనగల విత్తనాల పంపిణీ వేగంగా జరగాలని జిల్లా పరిషత్ చైర్మన్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు వలసలు ఎక్కువగా వెళ్తున్నారని, వారితో పాటు పిల్లలను కూడా తీసుకొని వెళ్లడం ద్వారా పిల్లలు చదువు, భవిష్యత్తు దెబ్బ తింటుందన్నారు.. వలసలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా పిల్లల కొరకు సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కింద పొలాలకు రస్తాలు వేయిస్తే రైతులకు బాగుంటుందని తెలిపారు..అలాగే అవుకు, గోరుకల్లు రిజర్వాయర్ ల నుండి రబీకి నీటి విడుదల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ ల నిర్వహణను సక్రమంగా, మరమ్మతులు సకాలంలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా రైతులకు సాగు నీటిని సజావుగా అందించవచ్చని ఛైర్మన్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన ఉల్లి పంటకు సంబంధించి రూ.10 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, మిగిలిన 8 కోట్ల రూపాయల మొత్తాన్ని కూడా త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని కలెక్టర్ తెలిపారు... రైతు సేవా కేంద్రాల ద్వారా మంగళ, బుధ వారాల్లో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 13, 14 శాతం ఉన్నా కూడా కొనుగోలు చేసే విధంగా మిల్లులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి జిల్లాలో వలసలు నివారించేందుకు గాను వలసలు వెళ్ళే ప్రజలకు ఇక్కడే వారికి ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వలసలు వెళ్ళే కుటుంబాల విద్యార్థుల కోసం సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. వెల్దుర్తి మండలంలోని బ్రహ్మగుండం క్షేత్రంలో దేవాదాయ శాఖ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు మండపం నిర్మించి వాటి ద్వారా వచ్చే సొమ్మును దేవాలయం అభివృద్ధికి వినియోగించకుండా, అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఎంక్వయిరీ చేయించాలని కలెక్టర్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. తుంగభద్ర హోస్పేట్ డ్యాం లో ఉన్న 30 గేట్ లు మరమ్మతులు చేస్తున్నందున, ఖరీఫ్, త్రాగు నీటికి తప్ప, రబీ కి నీరు ఇవ్వరని బోర్డు అధికారులు తెల్పిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఎన్హెచ్?340సి హైవే నిర్మాణం కారణంగా బ్రాహ్మణకొట్కూరు?దిగువపాడు ప్రాంత రైతులకు దాదాపు 2,500 ఎకరాల పొలాలకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు, తగిన పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిడ్తూరు మండలం జెడ్పీటీసీ సూచించిన జలకనూరు, మద్దిలేరు వాగు మరమ్మత్తుల కోసం రూ.44 లక్షలు మంజూరు చేయబడ్డాయని వివరించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావంతో నంద్యాల జిల్లా లో 11,448 హెక్టార్ల పంట దెబ్బతిన్నదని, అందులో 4,297 హెక్టార్ల మొక్కజొన్న, 6,384 హెక్టార్ల వరి పంటలు నష్టపోయాయని చెప్పారు. సంబంధిత వివరాలతో నష్టపరిహార నిమిత్తం సంపూర్ణ నివేదికను ప్రభుత్వానికి సమర్పించామని కలెక్టర్ తెలిపారు. ఎన్డిఎల్?9 రకం వరి పంట సాగు చేసిన రైతులు తేమ తగ్గిన తర్వాత ప్రభుత్వ మద్దతు ధరకంటే ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉందని, రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అధిక వర్షాల కారణంతో పాణ్యం నియోజకవర్గంలోని 4 మండలాలు పంటలు దెబ్బ తిన్నాయన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు పంట పండించిన కౌలు రైతులకు నష్ట పరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న పంటకు సంబంధించి రైతులు దళారులకు 1800 రూపాయలకు అమ్ముకుంటున్నారని, ప్రభుత్వం 2 వేల 400 రూపాయలు మద్దతుధర ప్రకటించినందువల్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ లను కోరారు. జిఎస్టీ ధరలు తగ్గినందుకు స్ప్రేయర్ లు, వ్యవసాయ యాంత్రీకరణ ఎక్కువగా కావాలని రైతులు అడుగుతున్నారని, ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను కోరారు..

## ఎంపీ.మాగుం.టను.మర్యాదపూర్వకంగా కలసిన ఏపీ మైనార్టీ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్. సయ్యద్ సాదిక్



మార్కాపురం,నవంబర్ 7: శ్రీ చక్రమార్కాపురం ఒంగోలు నగరంలోని ఎంపీ కార్యాలయం నందు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో ఘనంగా సన్మానించారు. .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సయ్యద్ సాదిక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులను కలిసి ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి సయ్యద్ సాదిక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్లాంటేషన్ ల లో మొక్కల ఎదుగుదల కు కృషి - సబ్ డి ఎఫ్ ఓ వెంకట సుబ్బయ్య



జీలుగుమిల్లి నవంబర్ 07 (శ్రీ చక్ర)అటవీ శాఖ పరిధిలో నాటిన ప్లాంటేషన్ లలో మొక్కల ఎదుగుదలకు కృషి చేస్తున్నట్లు సబ్ డిఎఫ్ ఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం మండలం లోని కామయ్య పాలెం బీట్,జీలుగుమిల్లి బీట్ లలో గత రెండు సంవత్సరాల క్రితం నాటిన మారుజాతి మొక్కల ప్లాంటేషన్ లను క్షేత్రస్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా ప్లాంటేషన్ లలో మొక్కల పెరుగుదల కు సంబంధించి సిబ్బంది కి పలు సూచనలు చేశారు. మొక్కల మధ్య లో కలుపు లేకుండా చూడాలని సిబ్బంది కి తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అటవీశాఖ పరిధిలో ఉన్న ప్లాంటేషన్ లలో మొక్కల ఎదుగుదల కు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ అధికారి దుర్గా కుమార్, డి ఆర్ ఓ ధర్మారావు,బీట్ అధికార్లు మారేష్,యేసుపండు,రాఘవులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

## వి డి ఏ పాయింట్లువెంటనే విడుదల చేయాలి

### సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్



పరవాడ, నవంబరు07(శ్రీ చక్ర):అక్టోబర్ నెల పూర్తయినా గాని నేటికీ వీడియో డి ఏ పాయింట్స్ గెజిట్ కార్మికశాఖ విడుదల చేయకపోవడం కార్మికులకు నష్టదాయకమైన చర్య అని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ విమర్శించింది. శుక్రవారం పరవాడలో జరిగిన సమావేశంలో గనిశెట్టి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ విధానాలువలన నిత్యావసర వస్తువులు ధరలుతో పాటు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఎ పాయింట్స్ పెరగవలసి ఉన్నది. సంవత్సరానికి రెండు పర్యాయాలు ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వినమయ ధరల సూచిక ఆధారంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్( విడఏ)పాయింట్స్ ను విడుదల చేయవలసి ఉన్నప్పటికీ అక్టోబర్ నెల పూర్తయినా ప్రకటించకపోవడాన్ని గని శెట్టి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.నేటికీ విడిఎ గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం కార్మికులకు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని, అది యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చాడమేనని గని శెట్టిఅన్నారు. తక్షణమే కార్మికశాఖ విడిఎ పాయింట్స్ విడుదల చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు టి మల్లేశ్వరరావు, కే కృష్ణ, లక్ష్మణరావు, రమేష్, నాగరాజు, రాము, ఈశ్వరరావు, దేవా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మన స్వాతంత్ర్య స్ఫూర్తి కి మూలం వందేమాతరం - ఎం ఇ ఒ కె. శ్రీనివాస్





జీలుగుమిల్లి నవంబర్ 07 (శ్రీ చక్ర)మన స్వాతంత్ర్య స్ఫూర్తి కి మూలం వందేమాతర గీతమని వందేమాతర గీతం యొక్క గొప్పతనం నేటి తరం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలని మండల విద్యాశాఖాధికారి కె. శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వందేమాతర గీతాన్ని స్థాపించి నేటికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మండలం లోని లక్ష్మీపురం ఎంపియుపి పాఠశాల లో బకించంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఐక్యత చాటేలా వందేమాతర గీతాన్ని ఆలపించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతర గీతం యొక్క గొప్పతనాన్ని తరతరాల కు స్ఫూర్తి గా నిలపాలన్నారు.అదే విధంగా మండలంలోని ములగలంపల్లి పాఠశాల,వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం లో 150వజయంతివేడుకలను జరిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్,వెంకటేష్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, సత్యనారాయణ,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు.





నాతవరం, నవంబర్ 07(శ్రీ చక్ర):నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో, ఇటీవల మోటార్ సైకిళ్లకు సంభవిస్తున్న వరుస ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలను నివారించేందుకు నాతవరం నుంచి తాండవ జంక్షన్ వరకు మరియు ములగపూడి నుంచి గన్నవరంకి మెట్ట వరకు (తునీ-నర్సీపట్నం ప్రధాన రహదారి) పొదలు, మొక్కలు, ఆకులు తొలగించే జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.ఈ చర్య ద్వారా రోడ్డు పక్కలకు అడ్డుగా పెరిగిన మొక్కలు, పొదలు తొలగించబడటంతో రహదారి సౌకర్యంగా మారి, వాహనదారులకు స్పష్టమైన దృశ్యం కనిపించేలా మారింది. రాత్రి సమయంలో కూడా ప్రమాదాలు జరగకుండా ఈ చర్య సహాయపడుతుందని భావిస్తున్నారు.రోడ్డు భద్రత కోసం ప్రజలు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్‌లు ధరించాలని, అతివేగంతో వాహనాలు నడపకుండా జాగ్రత్త వహించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవం

### జాతీయ జెండాలతో హాసన్ బాధలో పురవీధుల్లో బారీ ర్యాలీ






రామచంద్రపురం, నవంబర్ 7( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో, జెడ్పిపి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఆధ్వర్యంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన స్వాతంత్ర్య సమర నినాదమైన వందేమాతరం 150 సంవత్సరముల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం బంకించంద్ర ఛటర్జీ మనోమథనం లో ప్రభవించి, భారతీయ స్వాభిమాన గీతమైన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వరాజ్యం స్వదేశీ సమైక్యత నినాదంతో ప్రతీ ఒక్కరూ వందేమాతర గీతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు .స్వదేశీ వస్తువులనే వాడాలని తద్వారా దేశ ఆర్థిక పరిస్థితి వృద్ధిలోకి రాడానికి దోహద పడుతుందని సర్పంచ్ తెలియజేశారు.అనంతరం గ్రామ వీధులలో విద్యార్దులు ఉపాధ్యాయులు కలసి ర్యాలీ నిర్వహించారు.

## కాజులూరు ఎంపిడివో రాంబాబు పలు చోట్ల తనిఖీలు

### వాట్సాప్ డోర్ టు డోర్ సర్వేను పూర్తి చేయాలి.
### ఉపాధి హామీ రికార్డులు తనిఖీ.



కాజులూరు, నవంబర్ 7 (శ్రీచక్ర)కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు మండల పరిధిలో పలుచోట్ల తనిఖీలు నిర్వహించి పంచాయతీ సికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈమేరకు మండలానికి చెందిన గొల్లపాలెం, ఆర్యవటం, జగన్నాధగిరి గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపిడివో రాంబాబు తనిఖిలు నిర్వహించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ప్రభుత్వ పథకాలైన మన మిత్ర, వాట్స్ అవ్ డోర్ టు డోర్ సర్వేను పూర్తి చేయాల్సిందిగా సచివాలయ సిబ్బందికి సూచించారు అలాగే ఉపాధి హామీ రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాలని ఆయా గ్రామ పంచాయతిల ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఆదేశాలు జారి చేసారు.

## వైద్య సేవల్లో రోగులు పట్ల విశ్వసనీయత పెంపొందించాలి.ఏరియా ఆసుపత్రిలో ఆర్డీవో అఖిల అకస్మిక తనికి.

రామచంద్రపురం,నవంబర్ 7 (శ్రీచక్ర) ప్రాంతీయ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తూ రోగుల్లో సేవల పట్ల విశ్వసనీయ తను పెంపొందించాలని ఆర్డీవో దేవరకొండ అఖిల వైద్య సిబ్బందికి సూచించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పలు విభాగాల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆకస్మిక తనిఖీ ప్రక్రియలో ఆసుపత్రి సేవల, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగుల సమస్యలు ఆసుపత్రి శుభ్రత వంటి అంశాలను పరిశీలించి లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు పలు ఆదేశాలను ఆమె జారీ చేశారు ఆకస్మికంగా ఆసుపత్రులకు వెళ్లి, వైద్య సిబ్బంది, సిబ్బంది హాజరు పత్రాలు, మందుల సప్లై, ప్రయోగశాల, క్యాజువలిటీ, ఎమర్జెన్సీ సేవలను పరిశీ లించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు వైద్య సేవల ప్రమాణాలు మెరుగుపరచాలని, సిబ్బంది పనితీరు మెరుగు పడాల్సి ఉందన్నారు. అత్యవసర వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రాణ నష్టాలకు తావు లేకుండా వ్యవహరించాలన్నారు. ఓ పి నమోదు చేయడానికి ఎంత సమయం పడుతు న్నది అనే విషయంపై ఆసుపత్రి సూపరింటెం డెంట్ జి.ప్రవీణ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎంతమంది ఉన్నారు .ఎన్ని ఖాళీలు ఉన్నాయనీ ఆర్డీవో అడిగి తెలు సుకున్నారు . ముఖ్యంగా ఆసుపత్రి నందు ఎముకలు చర్మవ్యాధుల వైద్యుల కొరత వలన చాలా కేసులు కాకినాడకు పంపించడం జరుగుతుందని కావున త్వరలో ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు .ఆసుపత్రి వైద్యులు రోగులు పట్ల దురుసుగా ప్రవర్తించ కుండా మానవతా దృక్పథంతో పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా మెరుగైన వైద్య సేవలు వైద్య వ్యవస్థకు వన్నె తేవాలని ఆమె సూచించారు. ఆసుపత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలేనని వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు .ఏరియా హాస్పిటల్ డయాలసిస్ సెంటర్ పెట్టడానికి ఏరియా హాస్పిటల్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించారు . అనంతరం ఏరియా హాస్పిటల్ కు సంబంధించిన రక్త నిధి మరియు హెచ్ఐవి బ్లాక్ ను తనిఖీ చేసి రోగులు వివరాలు నమోదు జరుగుతున్న విధానాన్ని, రక్త పరీక్షలు చేస్తున్న విధానాన్ని ల్యాబ్ టెక్నీషియన్లు , ఇన్చార్జిలను అడిగి తెలుసు కొని సమంత రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ కార్తీక్, సూపరింటెండెంట్ ప్రవీణ్ ,హాస్పిటల్ అభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో బంకీం చంద్ర చటర్జీ కి ఎంపిడివో ఘన నివాళులు





కాజులూరు,నవంబర్ 7( శ్రీచక్ర)బంకిం చంద్ర ఛటర్జీ వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శ్రీ బంకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాంబాబు మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7 న రచించిన వందే మాతరం గీతం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్కూల్ టీచర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్లో వందేమాతరం ఉత్సవం



రామచంద్రపురం, నవంబర్ 7( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గల శ్రీ వివేకానంద స్కూల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి ఎచ్ శైలూషా ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాస్ అధ్యక్షతన వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ సమైక్యతకు వందేమాతరం గీతం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలుషా మాట్లాడుతూ వందేమాతర పూర్తి గీతాన్ని ప్రతీ విద్యార్ది నేర్చుకొని పాడాలనీ అఖండ భారతదేశ చరిత్రలో వందేమాతర గీతం ప్రాముఖ్యత గురించి ఈసందర్భంగా స్కూలు విద్యార్ధిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హాసన్ బాధలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ట బారిగా తరలివచ్చిన భక్తులు





రామచంద్రపురం, నవంబర్ 7 (శ్రీచక్ర)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసనబాద గ్రామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు ఉండి అక్కయ్యశర్మ , వీరభద్రశర్మ, వేద పండితుల బ్రహ్మత్వంలో దాత సత్తి సుబ్బారెడ్డి సీతారత్నం దంపతులచే ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి.సత్యనారాయణ సహాయ కమిషనర్ కోనసీమ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ ధ్వజస్థంభ దాత సత్తి సుబ్బారెడ్డి సీతారత్నం దంపతులు వారి కుమారులు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు,మాజీ జడ్పిటిసి వైస్ చైర్మన్ శ్రీ చింతపల్లి వీరభద్రరావు హసనబాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్,గ్రామ వార్డు మెంబర్లు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు,కే.గంగవరం గ్రూపు దేవాలయాల అధికారి,సిబ్బంది వి.బాలకృష్ణ విశేషంగా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి యాళ్ళ సత్యనారాయణ పర్యవేక్షించారు.




# శుభ్‌మన్ గిల్‌పై వేటు.. ఆసీస్‌తో ఆఖరి టీ20 ఆడే భారత తుది జట్టు ఇదే!

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచిన భారత జట్టు ఆఖరి పోరుకు సిద్ధమైంది. శనివారం బ్రిస్బేన్ వేదికగా జరిగే మ్యాచ్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. నాలుగో టీ20లో అద్భుత విజయాన్ని అందుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే జోరు కొనసాగించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు యాషెస్ సిరీస్ నేపథ్యంలో సీనియర్లు దూరమైన వేళ యువ ప్లేయర్లతో ఆడుతున్న ఆసీస్.. సిరీస్ సమం చేయడంపై కన్నేసింది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకంలో భాగంగా ఆఖరి మ్యాచ్‌లోనూ మార్పులు చేసే అవకాశం ఉంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డితో పాటు సంజూ శాంసన్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ ఇద్దరి కోసం వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు శివమ్ దూబేకు విశ్రాంతి ఇవ్వవచ్చు.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్‌ను టీమిండియా ప్రయోగాలకు ఉపయోగించుకుంది. హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. నాలుగో టీ20లో జితేశ్, సుందర్ విఫలమైనా.. ఆఖరి మ్యాచ్‌లో కొనసాగించనున్నారు.రెండు మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. బౌలింగ్ బాధ్యతలను జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లతో పాటు స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తీ,వాషింగ్టన్ సుందర్‌లు పంచుకోనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి కూడా అండగా నిలవనున్నాడుసుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ.




# ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం!

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్, తెలుగు తేజం ఎమ్మెస్కే ప్రసాద్‌కు ఘోర అవమానం ఎదురైంది. ప్రపంచకప్ విన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి ఘన స్వాగతం పలికేందుకు గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఎమ్మెస్కే ప్రసాద్‌ను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకుంది.ఈ వ్యవహారంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెస్కే ప్రసాద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్‌గా తనకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెస్కే ప్రసాద్.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) ప్రతినిధులపై కూడా బీసీసీఐకి ఫిర్యాదు చేసే యోచనలో ఉన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆపరేషన్స్ డైరెక్టర్‌గా ఎమ్మెస్కే ప్రసాద్ అద్భుత పనితీరు కనబర్చాడు. 2009 నుంచి 2014 వరకు ఈ బాధ్యతలు నిర్వర్తించిన ఎమ్మెస్కే ప్రసాద్.. క్రికెటర్లకు అనేక మౌళిక వసతులు కల్పించాడు. ఏసీ క్రికెట్ అకాడమీలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏసీఏ మైదానాల అభివృద్ధికి కృషి చేశారు. ఈ పని తీరుకు రివార్డ్‌గానే అతనికి చీఫ్ సెలెక్టర్ పదవి దక్కింది. అలాంటి ఆటగాడిని సెక్యూరిటీ అడ్డుకోవడంపై క్రికెట్ అభిమానులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన ఎమ్మెస్కే ప్రసాద్.. 1999-2000 మధ్య భారత్ తరపున ఆరు టెస్టు మ్యాచ్‌లు మరియు 17 వన్డేలు ఆడాడు. 2016 నుంచి 2019 వరకు భారత చీఫ్ సెలెక్టర్‌గా పని చేశారు.



# తండ్రితో పోలికపై యువరాజ్ సింగ్ సంచలన ప్రకటన!

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్.. తన తండ్రి యోగరాజ్ సింగ్ గురించి సంచలన ప్రకటన చేశారు. తన తండితో పోలిక గురించి అడిగినప్పుడు.. తాను ఆయనలాంటి వ్యక్తిని ఖచ్చితంగా కానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన ద్వారా కోచింగ్, మెంటరింగ్ విషయంలో తన వైఖరి, తన తండ్రి పద్ధతికి ఎంత భిన్నంగా ఉందో యువరాజ్ వివరించారు.యువరాజ్ సింగ్ కోచింగ్ ఇచ్చే విధానం లేదా యువ క్రీడాకారులకు మార్గనిర్దేశం చేసే పద్ధతి తన తండ్రి యోగ్రాజ్ సింగ్ అనుసరించే పద్ధతికి పూర్తిగా భిన్నంగా ఉంటుంది. యోగరాజ్ సింగ్ కఠినమైన క్రమశిక్షణ, దృఢమైన, కఠోరమైన వైఖరిని నమ్ముతారు. యువరాజ్ చిన్నతనంలో క్రికెట్‌పై దృష్టి పెట్టేలా చేయడానికి, ఆయన స్కేటింగ్ షూస్‌ను విసిరేసిన సంఘటనలు వంటివి ఆయన కఠినత్వానికి నిదర్శనంగా ఇప్పటికీ చెప్పుకుంటారు. దీనికి పూర్తి విరుద్ధంగా యువరాజ్ సింగ్ శైలి సున్నితంగా ఉంటుంది. ఆయన యువ క్రీడాకారుల అవసరాలను అర్థం చేసుకోవడంపై , వారి భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవడంపై దృష్టి పెడతారు.ఓ ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ తన కోచింగ్, మెంటరింగ్ విధానాన్ని వివరంగా వివరించారు. యువరాజ్ సింగ్ మాట్లాడుతూ, "నేను ఖచ్చితంగా యోగరాజ్ సింగ్ లాంటివాడిని కాదు. నేను చాలా విభిన్నమైన వ్యక్తిని, నా వ్యక్తిత్వం కూడా చాలా భిన్నంగా ఉంటుంది. అందుకే నా కోచింగ్ పద్ధతి కూడా చాలా భిన్నంగా ఉంటుంది." అని అన్నారు."ఎవరికైనా కోచింగ్ ఇస్తున్నప్పుడు లేదా మెంటరింగ్ చేస్తున్నప్పుడు కేవలం ఏం చేయాలో చెప్పే బదులు మీరు వారి స్థానంలో ఉండి ఆలోచించాలి. వారు ఎలా ఫీల్ అవుతున్నారో వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవాలని నేను నమ్ముతాను. ఇది ఒక పుష్ అండ్ పుల్ లాగా ఉండాలి. అంటే మీరు కొంత తీసుకుంటారు, కొంత ఇస్తారు. కాబట్టి 19 ఏళ్ల కుర్రాడి మనస్సులో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం." అని యువరాజ్ సింగ్ చెప్పుకొచ్చారు.యువరాజ్ సింగ్ అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వంటి యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేసి వారి కెరీర్‌ను తీర్చిదిద్దడంలో సహాయపడ్డారు. ఈ అనుభవం నేపథ్యంలో యువరాజ్ సింగ్ మాట్లాడుతూ.. "నేను 19 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు నేను ఎదుర్కొంటున్న సవాళ్లను ఎవరూ సరిగ్గా అర్థం చేసుకోలేదు. అందుకే ఈ రోజు 19 లేదా 20 ఏళ్ల యువ ఆటగాడిని చూసినప్పుడు.. వారు మానసికంగా ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారో నాకు తెలుసు" అని యువరాజ్ సింగ్ అన్నారు.యువీ అభిప్రాయం ప్రకారం.. యువ ఆటగాళ్లతో ఓ ప్రత్యేకమైన, బలమైన అనుబంధాన్ని ఏర్పరచుకోవడం చాలా అవసరం. ఆటగాడి భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, సరైన దిశలో వారికి మార్గనిర్దేశం చేయడమే ఒక మెంటర్ కీలకమైన పని అని యువరాజ్ సింగ్ నమ్ముతారు. మైదానంతో పాటు బయట కూడా యువకులు ఎదుర్కొనే అనేక రకాల సమస్యలను ఆయన అర్థం చేసుకుంటారు. అందుకే ఆయన కోచింగ్ ప్రక్రియను, ఆటగాడు, మెంటర్ ఇద్దరూ ఒకరి నుండి మరొకరు నేర్చుకునే ద్వైపాక్షిక ప్రక్రియగా అభివర్ణించారు. యువరాజ్ సింగ్ తన అనుభవం, దయతో కూడిన మానవతా విధానంతో యువ క్రికెటర్లకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ తనదైన ప్రత్యేకమైన మెంటరింగ్ పద్ధతిని కొనసాగిస్తున్నారు.



# నెలకు రూ.4లక్షలు పెద్ద అమౌంట్ కాదా..? భరణం విషయంలో షమీ మాజీ భార్యకు సుప్రీం సూటి ప్రశ్న



టీమ్ ఇండియా క్రికెటర్ మొహమ్మద్ షమీ నుంచి తనకు భరణం పెంచాలంటూ ఆయన మాజీ భార్య హసిన్ జహాన్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు లో ఇవాళ విచారణ జరిగింది. ఈ మేరకు షమీ, బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.భార్య హసిన్ జహాన్ తో పాటు కూతురికి ప్రతి నెలా రూ.4 లక్షలు ఇవ్వాలని కోల్‌కతా హైకోర్టు ఈ ఏడాది జులైలో ఆదేశించిన విషయం తెలిసిందే. మెయింటేనెన్స్‌లో భాగంగా ఆ అమౌంట్ ఇవ్వాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. ఇందులో భార్యకు రూ.1.5 లక్షలు, కూతురికి రూ.2.5 లక్షలు ఇవ్వాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అయితే, కోర్టు తీర్పుపై హసిన్ అసహనం వ్యక్తం చేసింది. తాము రూ.10 లక్షలు డిమాండ్ చేశామని పేర్కొంది. ఈ మేరకు కోల్‌కతా హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆదాయం, ఖర్చులు పెరిగాయని, షమీ ఎలా జీవితాన్ని గడుపుతున్నారో.. తానూ, తన కూతురు కూడా అదే రీతిలో కొనసాగించే హక్కు ఉందని పిటిషన్‌లో పేర్కొంది.దీనిపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసింది. 'నెలకు రూ.4లక్షలు అంటే పెద్ద అమౌంట్ కాదా..?' అంటూ సూటిగా ప్రశ్నించింది. ఈ మేరకు హసిన్ అభ్యర్థనపై స్పందన తెలియజేయాలని షమీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణ డిసెంబర్‌కు వాయిదా వేసింది.షమీ-హసీన్ 2014లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఒక కుమార్తె ఉంది. అయితే ఈ దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 2018లో షమీపై హసీన్ గృహ హింస, దాడి, వరకట్న వేధింపులు వంటి ఆరోపణలు చేసింది. ఈ విషయమై హసీన్ కోర్టును ఆశ్రయించింది. దీంతో షమీపై దాడి, హత్యాయత్నం, గృహ హింస తదితర అభియోగాలపై కేసు నమోదైంది. ఈ క్రమంలోనే 2019 ఆగస్టులో కోల్‌కతాలోని అలిపోర్ కోర్టు.. క్రికెటర్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అయితే దీన్ని షమీ సెషన్స్ కోర్టులో సవాల్ చేయగా.. అరెస్టు వారెంట్, క్రిమినల్ విచారణ ప్రక్రియపై స్టే విధిస్తూ 2019 సెప్టెంబర్‌లో సెషన్స్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఇదిలా ఉండగా.. షమీపై గృహహింస కేసు నమోదు చేసినప్పుడు.. తనకు భరణం కింద నెలకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆమె కోర్టులో కేసు వేసింది. అందులో రూ.7 లక్షలు తన ఖర్చుల నిమిత్తం కాగా, మరో రూ.3 లక్షలు కుమార్తె కోసమని పేర్కొంది. దీనిపై ఈ ఏడాది జనవరిలో విచారణ జరిపిన కోల్‌కతా హైకోర్టు.. హసీన్ (ఊజీబతిని ఏజీప్త్రజీని)కు భరణం కింద ప్రతి నెలా రూ.1.30లక్షలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో రూ.50వేలు హసీన్‌కు కాగా, మరో రూ.80వేలు కుమార్తె బాగోగుల కోసం చెల్లించాల్సిందిగా ఉత్తర్వుల్లో ఆదేశించింది. ఆ తర్వాత నెలకు రూ.4లక్షలు ఇవ్వాల్సిందిగా షమీని హైకోర్టు ఆదేశించింది. దీనిపై హసిన్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.


# బరువు తగ్గిన మాజీ కెప్టెన్.. స్టన్నింగ్ లుక్‌లో అర్జున రణతుంగ

కొలంబో: అర్జున రణతుంగ గుర్తున్నారా? శ్రీలంక మాజీ కెప్టెన్ ఇప్పుడు వెయిట్‌లాస్ అయ్యారు. స్టన్నింగ్ రీతిలో అతను మారిపోయాడు. భారీ కాయంతో ఉండే రణతుంగ.. చాలా సన్నగా కనిపిస్తున్నారు. ఈ ఫోటోలో ఎరుపు రంగు కుర్తా వేసుకున్న వ్యక్తే రణతుంగ. 1996 వన్డే వరల్డ్‌కప్ గెలిచిన శ్రీలంక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు అర్జున రణతుంగ. అయితే ఈ ఫోటోను షేర్ చేసింది మరో మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య. డ్యాషింగ్ బ్యాటర్ జయసూర్య ఈ ఫోటోను షేర్ చేయడం వల్ల .. ఆ రెడ్ కుర్తాలో ఉన్నది అర్జున రణతుంగ అని ఎవరూ నమ్మలేకపోతున్నారు. ఆ ఇద్దరితో పాటు అప్పటి మేటి బ్యాటర్ అరవింద డిసిల్వా, స్పిన్నర్ మురళీధరన్ కూడా ఉన్నారు.అర్జున రణతుంగ ఫోటోను చూసిన జనం ఆశ్చర్యపోతున్నారు. బహుశా అతనికి ఏవైనా వ్యాధి సోకిందేమో అన్న అభిప్రాయాలను కొందరు నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. తమిళ యూనియన్ 125వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆ ఫోటో దిగారు. మహా బలశాలిగా కనిపించే రణతుంగ ఇలా మారిపోయేడేంటి అని కొందరు నివ్వెరపోతున్నారు. జూలై 2000 సంవత్సరంలో రణతుంగ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి సిన్హలా ఉరుమయ పార్టీ తరపున గెలిచారు.1996 వరల్డ్‌కప్ ఫైనల్లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 241 రన్స్ చేసింది. ఆసీస్ బ్యాటర్లలో మార్క్ టేలర్ 74, రికీ పాంటింగ్ 45 రన్స్ చేశారు. ఇక 242 రన్స్ టార్గెట్‌తో చేజింగ్‌కు దిగిన శ్రీలంకకు ఆరంభంలో షాక్ తగిలింది. ఆ జట్టు 23 రన్స్‌కే రెండు వికెట్లను కోల్పోయింది. ఆ దశలో గురుసిన్హా, అరవింద డిసిల్వా కీలక ఇన్నింగ్స్ ఆడారు. గురుసిన్హా 65, డిసిల్వా 107 రన్స్ చేశారు. కెప్టెన్ అర్జున రణతుంగ 37 బంతుల్లో 47 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో ఏడు వికెట్ల తేడాతో లంక విజయాన్ని నమోదు చేసి ట్రోఫీ ఎగురేసుకుపోయింది.




# పాకిస్థాన్‌పై 2 రన్స్ తేడాతో గెలిచిన భారత్

మాంగ్‌కాక్: పాకిస్థాన్‌పై రెండు రన్స్ తేడాతో నెగ్గింది ఇండియా. హాంగ్‌కాంగ్ సిక్సెస్ టోర్నీలో దినేశ్ కార్తీక్ నేతృత్వంలోని భారత జట్టు డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో విజయాన్ని నమోదు చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా నిర్ణీత ఆరు ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 రన్స్ చేసింది. ఇండియన్ టీమ్‌లో ఓపెనర్ రాబిన్ ఊతప్ప అత్యధికంగా 28 రన్స్ చేశాడు. 11 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో అతను ఆ స్కోరు చేశాడు. తొలి వికెట్‌కు ఊతప్ప, భారత్ చిప్లి 42 రన్స్ జోడించారు. దినేశ్ కార్తీక్ ఆరు బంతుల్లో రెండు ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 17 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. 87 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్.. 24 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది. అయితే మూడు ఓవర్లు వేసిన సమయంలో? వర్షం వచ్చింది. దీంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మూడు ఓవర్లలో పాక్ వికెట్ నష్టానికి 31 రన్స్ చేసింది. అయితే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం పాక్ రెండు పరుగులు వెనుకబడి ఉండిపోయింది. దీంతో బారత్ రెండు పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసింది. పూల్ సీలో పాకిస్థాన్ ఓ మ్యాచ్‌లో విజయాన్ని సాధించగా, మరో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. ఇక శనివారం ఆ గ్రూపులో కువైట్‌తో ఇండియన్ టీమ్ తలపడనున్నది.




# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్ధాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్లు,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?







ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎబా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్ ! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి



సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.




# పవర్‌ఫుల్ క్యామియోకు రెడీ అయిన సల్మాన్



: బాలీవుడ్ స్టార్ హీరో రితేష్ దేశ్‌ముఖ్ రాజా శివాజీ సినిమాను చేస్తున్న సంగతి తెలిసిందే. రితేష్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ముందు నుంచి భారీ అంచనాలుండగా, ఇప్పుడా అంచనాలను పెంచే వార్త ఒకటి తెలుస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. శివాజీ యొక్క అత్యంత విశ్వసనీయుడు, విశ్వాసపాత్రుడైన జీవా మహాలా పాత్రలో సల్మాన్ కనిపించనున్నారట. రాజా శివాజీలో సల్మాన్ ఖాన్ సల్మాన్ ఖాన్ బిగ్ స్క్రీన్ పై నటించిన ప్రతీసారీ తనదైన శైలిలో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ ఉంటారు. ఇప్పుడు రితేష్ తో కలిసి రాజా శివాజీలో కూడా తన కీలక పాత్రతో మ్యాజిక్ చేయడానికి సల్మాన్ రడీ అవుతున్నట్టు తెలుస్తోంది. నవంబర్ 7 నుంచి సల్మాన్ ఈ షూటింగ్ లో పాల్గొననున్నారని, సినిమాలోని మేజర్ హైలైట్స్ లో సల్మాన్ ఖాన్ చేసే క్యారెక్టర్ కూడా ఒకటిగా నిలుస్తుందని చిత్ర యూనిట్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.సల్మాన్ రాకతో పెరిగిన అంచనాలు అఫ్జల్ ఖాన్ నమ్మకస్తుడైన సయ్యర్ బండా చేసిన భీకర దాడి టైమ్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ను రక్షించడంలో జీవా మహాలా కీలక పాత్ర పోషించారు. ఈ ధైర్య సాహసాలను రాజా శివాజీలో చూపించనున్నారని, సినిమాలో ఇవి మేజర్ హైలైట్ గా నిలుస్తాయని సమాచారం. సల్మాన్ ఖాన్ రాకతో ఇప్పటికే రాజా శివాజీపై అంచనాలు పెరగ్గా, ఈ సినిమా రితేష్ కెరీర్లోనే మైల్ స్టోన్ ఫిల్మ్ గా నిలవనుంది. అఫ్జల్ ఖాన్ పాత్రలో సంజయ్ దత్ రాజా శివాజీలో జీవా పాత్రలో సల్మాన్ ఖాన్ కనిపించనుండగా, అఫ్జల్ ఖాన్ పాత్రలో సంజయ్ దత్ నటించనున్నారు. ఇప్పటికే ఇద్దరు బాలీవుడ్ స్టార్లను రంగంలోకి దింపిన రాజా శివాజీ చిత్ర యూనిట్, రానున్న రోజుల్లో ఇంకెంతమందిని ఈ సినిమాలో భాగం చేస్తారో చూడాలి. కాగా సల్మాన్ ఇప్పటికే గతంలో రితేష్ తో కలిసి లాయ్ భారీ సినిమాతో పాటూ వేద్ మూవీలోని వేద్ లవ్లే సాంగ్ లో గెస్ట్ రోల్ లో కనిపించారు.




# అడివి శేష్ 'డెకాయిట్' కాన్ఫిడెన్స్ లెక్క ఇది..!

: అడివి శేష్ సినిమా ఏదైనా సరే సంథింగ్ స్పెషల్ గా ఉంటాయి. తను తీసే సినిమాల మీద అడివి శేష్ చాలా కాన్ఫిడెంట్ గా కనిపిస్తాడు. సినిమాకు కాస్త ఎక్కువ టైం తీసుకున్నట్టు అనిపించినా అందుకు తగినట్టుగానే అవుట్ పుట్ ఇస్తాడు. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాను అసలైతే ఈ ఇయర్ డిసెంబర్ 25న రిలీజ్ చేయాలని అనుకున్నా అది కాస్త నెక్స్ట్ ఇయర్ మార్చి 19కి వాయిదా పడింది. శానీల్ డియో డైరెక్ట్ చేస్తున్న డెకాయిట్ సినిమాలో శేష్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుంది. మార్చి 19న శేష్ సినిమాతో పాటు ఐ.ఉ.ఈ యష్ నటించిన టాక్సిక్ కూడా రిలీజ్ అవుతుంది. ఐతే శేష్ మాత్రం టాక్సిక్ తో పోటీ పర్వాలేదు అంటున్నాడు. ఒకేసారి రెండు సినిమాలు వచ్చి సక్సెస్ అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. అంతేకాదు టాక్సిక్ సినిమాకు తాను భయపడటం లేదు. సైలెంట్ గా వచ్చి హిట్ కొట్టేస్తాం అంటూ చెప్పాడు అడివి శేష్. ఐతే సినిమాల మధ్య ఫైట్ ని బాక్సాఫీస్ వార్ అనే పదం కేవలం మీడియా మాత్రమే సృష్టించిందని అన్నారు అడివి శేష్. ఐతే అవతల ఎంత పెద్ద సినిమా అన్నది కాదు మన సినిమాపై మనకు సూపర్ కాన్ఫిడెన్స్ ఉండాలి. అది అడివి శేష్ కి బోలెడంత ఉంది. ప్రతి సినిమాను కొత్త దారిలో వెళ్తూ కొత్త కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు అడివి శేష్. . డెకాయిట్ సినిమా ముందు ఒక స్టార్ హీరోయిన్ తో మొదలు పెట్టారు. టీజర్ కూడా రిలీజ్ చేశారు. కానీ ఆ హీరోయిన్ కొన్ని కారణాల వల్ల సినిమా నుంచి తప్పుకోగా మళ్లీ ఆమె ప్లేస్ లో మృణాల్ ఠాకూర్ ని తీసుకున్నారు. శేష్ సినిమాను మార్నింగ్ ఆఫర్ చేస్తే ఆఫ్టర్ నూన్ కల్లా మృణాల్ ఓకే అనేసిందని శేష్ రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. మృణాల్ ఠాకూర్ కూడా తెలుగులో మరిన్ని సినిమాలు చేయాలని చూస్తుంది. డెకాయిట్ తో హిట్ కొట్టి మరోసారి తన సత్తా చాటాలని అనుకుంటుంది. డెకాయిట్ మాత్రమే కాదు అడివి శేష్ చేస్తున్న గూఢచారి 2 కూడా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ అవుతుందట. జీ 2 సినిమాపై కూడా ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. గూఢచారి 2 సినిమాలో అడివి శేష్ తో వామిక గబ్బి జత కడుతుంది. తెలుగు స్పై థ్రిల్లర్ గా ఆడియన్స్ ని అలరించిన గూఢచారి సీక్వెల్ గా ఈసారి పాన్ ఇండియా లెవెల్ లో ఆడియన్స్ ని రీచ్ అయ్యే కంటెంట్ తో జీ 2 వస్తుందని తెలుస్తుంది.

# ఓ ఫెయిల్యూరే లారెన్స్‌కు వంద కోట్లు తెచ్చిపెట్టిందా?

ఒక జానర్ ఔట్ డేట్ అయిపోయింది, ఒక డైరెక్టర్ ఫామ్‌లో లేదు, సినిమాకు చాలా గ్యాప్ వచ్చింది.. ఇలాంటి మాటలన్నీ కాంచన 4 అనౌన్స్ చేసినప్పుడు గట్టిగానే వినిపించాయి. హార్రర్ కామెడీల ట్రెండ్ పోయిందని అందరూ ఫిక్స్ అయ్యారు. కానీ, రాఘవ లారెన్స్ మాత్రం తన బ్రాండ్ వాల్యూ ఏంటో మరోసారి ప్రూవ్ చేస్తున్నాడు. సినిమా షూటింగ్ ఇంకా పూర్తి కాకముందే, కాంచన 4 బిజినెస్ డీల్స్ చూసి ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ?లేటెస్ట్ టాక్ ప్రకారం, ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ (డిజిటల్ + శాటిలైట్) ఇప్పటికే వంద కోట్లు దాటేశాయని సమాచారం. కేవలం అన్ని భాషల డిజిటల్ రైట్స్ 50 కోట్లు పలకగా, అసలు సర్‌ప్రైజ్ హిందీ హక్కుల రూపంలో వచ్చింది. ఒక్క హిందీ రైట్స్ (థియేట్రికల్ + శాటిలైట్) ఏకంగా 50 కోట్లకు పైగా అమ్ముడవడం ట్రేడ్ పండితులనే ఆశ్చర్యపరుస్తోంది. ? ఇంత భారీ రేటు హిందీలో ఎలా సాధ్యమైందంటే.. ఇక్కడే లారెన్స్ బ్రాండ్ మ్యాజిక్ ఉంది. కాంచన సిరీస్‌కు నార్త్ ఇండియాలో, ముఖ్యంగా శాటిలైట్, యూట్యూబ్‌లో సాలిడ్ ఫ్యాన్ బేస్ ఉంది. వాళ్లకు లారెన్స్ మార్క్ హార్రర్, కామెడీ, సెంటిమెంట్ నచ్చేసింది. ఈ క్రేజ్‌ను క్యాష్ చేసుకోవాలని, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ కాంచనను లక్ష్మి పేరుతో రీమేక్ చేశాడు. కానీ, ఆ సినిమా దారుణంగా ఫెయిల్ అయింది. ?అక్షయ్ కుమార్ రీమేక్ కంటే, లారెన్స్ ఒరిజినల్ డబ్బింగ్ సినిమాలే బాగున్నాయని నార్త్ ఆడియెన్స్ ఫిక్స్ అయిపోయారు. అంటే, బాలీవుడ్ స్టార్ హీరో కూడా లారెన్స్ క్రియేట్ చేసిన ఆ సోల్‌ను, ఆ మ్యాజిక్‌ను రీ క్రియేట్ చేయలేకపోయాడు. ఈ ఫెయిల్యూర్, కాంచన 4కు వరంగా మారింది. రీమేక్‌ల కంటే, మీ ఒరిజినల్ డబ్బింగే మాకు కావాలి అని హిందీ డిస్ట్రిబ్యూటర్లు ఫిక్స్ అవ్వడంతో, రేటు గట్టిగానే పెరిగింది. ఈసారి లారెన్స్ కూడా చాలా స్మార్ట్‌గా ప్లాన్ చేశాడు. హిందీ ఆడియెన్స్‌ను మరింతగా ఎట్రాక్ట్ చేయడానికి, పాన్ ఇండియా అప్పీల్ ఉన్న పూజా హెగ్డే, నోరా ఫతేహిలను హీరోయిన్లుగా తీసుకున్నాడు. వీళ్ల గ్లామర్, డ్యాన్స్ సినిమాకు అదనపు అట్రాక్షన్. ?దానికి తోడు, సౌత్ సినిమాలను హిందీలో డబ్ చేసి, యూట్యూబ్‌లో కాంచన బ్రాండ్‌ను పెంచి పెద్ద చేసిన గోల్డ్ మైన్ ఫిలిమ్స్ సంస్థ, ఇప్పుడు కాంచన 4 నిర్మాణంలో భాగస్వామిగా ఉంది. దీంతో, హిందీ రిలీజ్, ప్రమోషన్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉండబోతున్నాయి. మొత్తం మీద, ఔట్ డేట్ అయిందనుకున్న జానర్‌తోనే, బాలీవుడ్ ఫెయిల్యూర్నే తన బ్రాండ్ వాల్యూగా మార్చుకుని, లారెన్స్ వంద కోట్లను అప్పుడే తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ లో క్లిక్ అవుతుందో చూడాలి.





# చీరకట్టులో హృదయాన్ని తాకుతున్న మానస చౌదరి!

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు గ్లామర్ తోనే కాదు సాంప్రదాయంగా ఆకట్టుకుంటూ అభిమానులలో గౌరవాన్ని పెంచుకుంటున్నారు. మరి కొంతమంది ఆ చీరకట్టులో కూడా గ్లామర్ వలకబోస్తూ ఫ్యాన్స్ ను ఫిదా చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా చీరకట్టులో కనిపించి, యువత హృదయాన్ని తాకుతూ అందరి దృష్టిని ఆకర్షించింది యంగ్ బ్యూటీ మానస చౌదరి. తాజాగా చీరకట్టులో దర్శనమిచ్చిన ఈమె.. తన అందాలతో అభిమానులను ఆకట్టుకుంది. సాంప్రదాయంగా కనిపిస్తూ తనపై గౌరవాన్ని మరింత పెంచుకుంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారుఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటూ అభిమానులకు చేరువవుతున్న నటీమణులలో మానస చౌదరి కూడా ఒకరు. ప్రస్తుతం సోషల్ మీడియాలో పర్పుల్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇటు సెలబ్రిటీలు కూడా పర్పుల్ కలర్ డ్రెస్సులు, చీరలు ధరించి ట్రెండు ని బాగా యూజ్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే తాజాగా మానస చౌదరి కూడా ఇలా పర్పుల్ కలర్ చీర ధరించి తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. సింగిల్ ఫ్లేర్ తో పైను సరిచేసిన ఈమె.. తన జుట్టును గాలికి వదిలేసి తన స్టైలిష్ లుక్కును కంప్లీట్ చేసింది. ఈ చీర కట్టులో ఎంతో అందంగా ముద్దుగా కనిపిస్తోంది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం మానస చౌదరికి సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మానస చౌదరి కెరియర్ విషయానికి వస్తే.. సుమా కొడుకు రోషన్ కనకాల హీరోగా వచ్చిన బబుల్గం చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది తెలుగు అమ్మాయి మానస చౌదరి. ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొన్న ఈమె తన బ్యాక్ గ్రౌండ్ గురించి కూడా చెప్పుకొచ్చింది. మానస చౌదరి మాట్లాడుతూ.." నేను చిత్తూరు జిల్లా పుత్తూరులో జన్మించాను. కానీ చెన్నైలో పెరిగాను. మా నాన్న వ్యాపారం చేస్తారు. నాకు ఎటువంటి సినిమా నేపథ్యం లేదు. నిజానికి నేను ఇండస్ట్రీలోకి రావాలనుకోలేదు. కానీ కాలక్రమేనా సినిమాపై ఇష్టం పెరిగి, ఇండస్ట్రీలోకి వచ్చాను . ఇదే విషయాన్ని మొదటి మా అమ్మ నాన్నతో



చెబితే వారు కూడా నాకు తమ ప్రోత్సాహాన్ని అందించారు. తల్లిదండ్రుల సహాయంతో చదువు పూర్తి చేసి, మోడలింగ్ ప్రారంభించాను. అదే సమయంలో ఒక ఫ్రెండ్ ద్వారా దర్శకుడు రవికాంతకు నా ప్రొఫైల్ పంపించి..ఆయన టీం నుంచి కాల్ రావడంతో ఫోటోషూట్ చేసాము. అలా నా సినిమా జర్నీ మొదలైంది

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printe d at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**